ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
16 ఏప్రిల్
2025




# అభ్యాసోత్సవ్‌లో స్టూడెంట్స్ ప్రతిభకు పట్టాభిషేకం..!!

**ఐఐటీ.. నీట్ సాధించాలన్న స్ఫూర్తి నింపిన అభ్యాసోత్సవ్**
**అవార్డ్ సెర్మనీకి హాజరైన 265 పాఠశాలల విద్యార్థులు**
**ఘనంగా ఈ. అభ్యాస అకాడమీ 11వ రాష్ట్రస్థాయి అవార్డ్ ఫంక్షన్ - అభ్యాసోత్సవ్**
**నిర్వహించిన తీరు పట్ల ప్రశంసలు**

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** ఈ. అభ్యాస్ అకాడమీ, వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియంలో తమ అనుబంధ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ భువనగిరి ఫణిపవన్ శాస్త్రి మాట్లాడుతూ, 2024-25 విద్యా సంవత్సరంలో ఈ. అభ్యాస్ అందిస్తున్న ఫాక్ట్ టెక్నో ఎడ్జ్ గ్లోబల్ ఒలంపియాడ్ ప్రోగ్రాం ను అనుసరిస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని 265 కి పైగా అనుబంధ ప్రైవేట్ నాన్-కార్పొరేట్ పాఠశాలల నుండి, 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు 65,000 మందికి పైగా విద్యార్థులు గణితము ఫిజిక్స్ కెమిస్ట్రీ బయాలజీ రీజనింగ్ సబ్జెక్టుల్లో నిర్వహించిన ఆర్ఎంఎం, ఆర్ఎస్ఎం, ఏ మ్యాట్, టీబిఇట్ K-CCM, K-SAT & B.V.V.S ఒలింపియాడ్ పరీక్షలలో పాల్గొని రాష్ట్రస్థాయి ర్యాంకులు (1 నుండి 3) సాధించి, 1200ం విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. R-MM, రామానుజన్ మాథ్స్ మహోత్సవ్ ఒలంపియాడ్ లో 275 మంది 1,2 &3 ర్యాంకులు 3 నుండి పదవ తరగతి విద్యార్థులు అందుకున్నారు.. R-SM, రామన్ సైన్స్ మహోత్సవ్ ఒలంపియాడ్ లో 315 మంది 1,2&3 ర్యాంకులు 3 నుండి పదవ తరగతి విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.. A-MAT, ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ ఒలంపియాడ్ లో 295 మంది 1,2&3 ర్యాంకులు 3 నుండి పదవ తరగతి విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.. B-MAT, జెసి మెడికల్ ఒలంపియాడ్ లో 215 మంది 1,2&3 ర్యాంకులు 6 నుండి 10 తరగతి విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.. T-EAT, రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో 175 మంది 1,2&3 ర్యాంకులు 3 నుండి 5 తరగతి విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.. K-CCM, కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్స్ ఒలంపియాడ్ లో 175 మంది 1,2&3 ర్యాంకులు 5 నుండి 10 తరగతి విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.. K-SAT రాష్ట్రస్థాయిలో రెండు లెవెల్స్ లో జరిగిన కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్ లో 315 మంది 1,2&3 ర్యాంకులు 3 నుండి పదవ తరగతి విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.. & B.V.V.S బీబీవీఎస్ గ్రాండ్ ఒలంపియాడ్ లో ఫాక్ట్ ప్రోగ్రాం లో 6 నుండి 9 వ తరగతి లో 1,2&3 ర్యాంకులు 115 మంది టెక్నో ప్రోగ్రాం లో 6 నుండి 9 వ తరగతి లో 1,2&3 ర్యాంకులు 175 మంది గ్లోబల్ ఒలింపియాడ్ ప్రోగ్రాం లో 1 నుండి 5 వ తరగతి లో 1,2&3 ర్యాంకులు 105 మంది ఎడ్జ్ ప్రోగ్రాం లో 6 నుండి 9 వ తరగతి లో 1,2, 3 ర్యాంకులు 175 మంది విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ పురస్కారాలను అందించడానికి వివిధ రంగాలకు చెందిన మాజీ డిఆర్డిఓ చైర్మన్ జి. సతీష్ రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందిస్తూ స్ఫూర్తి సందేశంలో సైన్స్ విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలని దేశ అభ్యున్నతికి ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు ఉండాలని మారుమూల ప్రాంతం నుండి వచ్చిన అబ్దుల్ కలాం గొప్ప శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా దేశ ప్రజలను పొందారని చదువు మాత్రమే ఉన్నత స్థితికి తీసుకెళ్తుందని సందేశాన్ని ఇచ్చారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా. బి. జనార్ధన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం ఉండాలని బాధ్యతాయుత పౌరులుగా విద్యార్థులు తయారవ్వాలని వాహనాలను నడిపేటప్పుడు నియమాలు పాటించాలని మైనర్ లు వాహనాలు నడప రాదని పిలుపునిచ్చారు. సుశీల హాస్పిటల్స్ డైరెక్టర్ ।డా. పి.ఎస్. రమణి మాట్లాడుతూ విద్యార్థి ఏ రంగంలో ఉన్న సహానుభూతిని కలిగి ఉండాలని పి సందేశం ఇచ్చారు.

**బడ్జెట్ పాఠశాలలో నిజమైన విద్య: ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఎన్ రెడ్డి**

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలలో నిజమైన విద్య అందుతుంద నీ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని గొప్ప గురువులే గొప్ప శిష్యులను తయారు చేస్తారు అని తెలిపారు.. రచయిత వంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చిన్నప్పటి నుండే విద్యార్థులు ఆర్థిక సూత్రాలు నేర్చుకోవాలి అని.. తెలిపారు. సినీ రచయిత, డైరెక్టర్, నటుడు ఎస్. మీర్ మాట్లాడుతూ ఏ రంగం లో ఉన్నా మంచి మనిషి గా ఎదగాలి అని తెలిపారు..



యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ హైస్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ ను సత్కరిస్తున్న డిఆర్డిఓ మాజీ చైర్మన్ జి. సతీష్ రెడ్డి.


అభ్యాసోత్సవ్ లో మాట్లాడుతున్న డిఆర్డిఓ మాజీ చైర్మన్ జి. సతీష్ రెడ్డి



అభ్యాస ఉత్సవంలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి. జనార్దన్ రెడ్డి



అభ్యాస ప్రారంభ ఉపన్యాసం చేస్తున్న ఈ అబ్యాస్ వ్యవస్థాపకులు ఫణి పవన్ శాస్త్రి





అభ్యాసోత్సవంలో రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ హైస్కూల్ విద్యార్థులు బాలవర్ధన్, అభినయ చారి, వైష్ణవి.


అవార్డును అందుకుంటున్న యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి




తల్లిదండ్రుల పట్ల ఉపాధ్యుల పట్ల గౌరవం ఉండాలి అని తెలిపారు.. . ఆర్కిటెక్ట్ వై.వి.కే. శర్మ, వ్యవస్థాపకులు & ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్, స్టూడియో 8055 మాట్లాడుతూ సృజనాత్మకత కలిగి ఉండాలి అని, వ్యవస్థాపకులు గా మారాలి అని పిలుపునిచ్చారు. మయూర్ పట్నాల వ్యవస్థాపకులు & సీఈఓ, నిర్మాన్ సంస్థ విద్యారులు దేశం ముఖ్యం అనే భావన కలిగి ఉండాలి అని.. దేశానికి తిరిగి ఏమి ఇచ్చారు అని ఆలోచన చేయాలి , ఒక్కరు ,ఏ శక్తి లేకపోయినా సంకల్పం తో ముందుకు వెళ్లవచ్చు అని పిలుపు నిచ్చారు.. విద్యార్థులను ఆశీర్వదించారు: ఈ కార్యక్రమంలో విద్యా సంవత్సరం అంతా ప్రోగ్రాం నిర్వహణ లో ప్రతిభ కనబరిచిన అనుబంధ పాఠశాలలకు ఒలంపియాడ్ స్కూల్ ఆఫ్ ద ఇయర్ మెమెంటోతో సత్కరించారు. అతిథులకు సీఓఓ సువర్ణ భువనగిరి, తెలంగాణ సీఈఓ మణికంఠ, ఆంధ్రప్రదేశ్ సీఈఓ సాయి రామకృష్ణ, జోనల్ మేనేజర్లు వినయ్, సంతోష్ జ్ఞాపికలు అందజేశారు.

# రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్‌లో లోటస్ ల్యాప్ స్టూడెంట్స్ ప్రతిభ

**రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ విజయాలతో మెరిసిన లోటస్ గోల్డ్ స్టార్స్**

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ గర్వంతో తెలియజేస్తున్నది, మా స్కూల్‌కు చెందిన III నుంచి IX తరగతుల విద్యార్థులు పలు ఒలింపియాడ్ పరీక్షలలో రాష్ట్ర 1వ, 2వ మరియు 3వ ర్యాంకులను సాధించడం విశేషమైన గర్వకారణం.

**విజయసాధించిన ఒలింపియాడ్ పరీక్షలు:**

గణితం (Mathematics), సైన్స్ (Science), ఇంగ్లీష్ (English), బయాలజీ (Biology), బిజినెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్, అబ్దుల్ కలాం సైంటిఫిక్ టెస్ట్, గ్రాండ్ ఒలింపియాడ్, ఐఐటీ ఈ-టెక్నో ప్రోగ్రాం



ఈ విజయాలు మా విద్యార్థుల శ్రమ, ప్రతిభ మరియు పట్టుదలతో పాటు, మా పాఠశాల నాయకత్వ దృష్టికోణానికి నిలువెత్తు ఉదాహరణ.

**విశేష కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము:**

విద్యా రత్న లయన్ డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, చైర్మన్ మరియు శ్రీమతి కొమటి రెడ్డి మంజుల రాణి గారు, మేనేజింగ్ డైరెక్టర్ గారికి

వీరి మార్గదర్శకత్వంలో అభివృద్ధి చెందుతున్న 21వ శతాబ్దానికి అనుగుణమైన అభ్యాస పద్ధతుల వల్లే విద్యార్థులు విశ్వాసంతో పోటీలలో నిలబడగలుగుతున్నారు. మా అద్భుతమైన టీచర్స్ - లోటస్ లర్నర్స్ కు మనఃపూర్వక ధన్యవాదాలు, వారు విద్యార్థుల్లో లోతైన విశ్లేషణ, తర్కశక్తి, సమస్యల పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మా మార్గదర్శక శక్తులైన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు - మీరు చూపే మద్దతు మా లక్ష్యాలను మరింత బలంగా ముందుకు నడిపిస్తుంది.

**విశేష గౌరవప్రదమైన విజయాలు:**

I. BVVS - గ్రాండ్ ఒలింపియాడ్:

మాస్టర్ డి. కార్తికేయ రెడ్డి (గ్రేడ్ VII AK) - రాష్ట్ర 3వ స్థానం

మాస్టర్ ఎ. నాగరుషికేష్ రెడ్డి (గ్రేడ్ III రూబీ) - రాష్ట్ర 3వ స్థానం

II. K-SAT లెవల్ - II:

మాస్టర్ టి. కార్తికేయ (గ్రేడ్ V ఎమెరాల్డ్) - రాష్ట్ర 1వ స్థానం

మాస్టర్ సువిధ్ మనస్ రెడ్డి (గ్రేడ్ VII AK) - రాష్ట్ర 1వ స్థానం

III. A-MAT:

మాస్టర్ టి. కార్తికేయ (గ్రేడ్ V ఎమెరాల్డ్) - రాష్ట్ర 1వ స్థానం

మాస్టర్ జె. గణేష్ (గ్రేడ్ III రూబీ) - రాష్ట్ర 2వ స్థానం

ఈ విజయాలు విద్యార్థుల ప్రతిభకే కాకుండా, వారి నిరంతర విద్యా ప్రయాణంలో వారిని ముందుకు నడిపించే ప్రేరణాత్మక ఘట్టాలుగా నిలిచాయి.

